తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
మంగళవారం 3-9-2024 పేజీలు : 8

## భారీ వర్షాలతో తెలంగాణ
# ప్రాజెక్టులకు జలకళ

**హైదరాబాద్,సెప్టెంబర్2:** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ వ్యాప్తంగా ప్రాజెక్టులకు వరదనీరు పోటెత్తుతోంది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరదనీటితో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. దీంతో ప్రాజెక్టుల వద్ద జలకళ సంతరించుకుంది. పెద్దఎత్తున వరదనీరు పోటెత్తడంతో పలు ప్రాజెక్టుల గేట్లను ఎత్తి అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. తెలంగాణలో ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు పరవళ్ళు తొక్కుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ఉభయ నదులు ఉగ్రరూపం దాల్చాయి.

# అతివలకు బీమా



**వాంకిడి, సెప్టెంబరు 2:** మహిళాశక్తి పేరుతో ప్రత్యేక రుణాలకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం అతివల కోసం బీమా పథకాలను సైతం అమల్లోకి తెచ్చింది. ఉచితంగా రుణబీమా, ప్రమాదబీమా పేరుతో రెండురకాల వసతులను కల్పిస్తోంది. పొదుపుసంఘం సభ్యురాలు మృతిచెందితే రుణం చెల్లించడం కుటుంబసభ్యులకు భారంగా మారుతోంది. అలాగే అప్పుతీసుకున్న మహిళ ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే రుణమాఫీతోపాటు ప్రమాదబీమా ద్వారా ఆర్థికసాయం అందనుంది. మార్చిలోనే రుణబీమా ప్రకటించగా తాజాగా ప్రమాదబీమాకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీచేసింది. ఈ రెండు పథకాలు గడిచిన మార్చి నుంచి అమల్లోకి వస్తున్నాయి.

**87,000 మందికి ప్రయోజనం..**

జిల్లా వ్యాప్తంగా 15మండలాల్లో 7946స్వయం సహాయక సంఘాలకు చెందిన 87వేలమంది సభ్యులు ఉన్నారు. వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి చిరు వ్యాపారాలు చేసుకోవడానికి బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, సీఐఎఫ్, మహిళాశక్తి పథకాల ద్వారా వివిధ రకాల రుణాలు అందజేస్తున్నారు.

**ప్రమాద బీమా రూ.10లక్షలు**

పొదుపు సంఘాల మహిళలు ప్రమాదవశాత్తు మృతిచెందితే అలాంటి వారి కటుంబాలకు రూ.10లక్షల ఉచితబీమా వర్తింపచేయనున్నారు. ఒకవేళ వంద శాతం వైకల్యం కలిగినా రూ.10లక్షలు అందిస్తారు. 50శాతం వైకల్యం కలిగితే రూ.5లక్షలు చెల్లిస్తారు. మృతిచెందిన మహిళలకు పొదుపు అప్పు ఉంటే అది కూడా మాఫీ చేస్తారు. గాయాలైన మహిళ అంగవైకల్యం తెలుపుతూ సదరం ధ్రువపత్రాలు, చికిత్స పొందిన ఆసుపత్రి పత్రాలు సమర్పించాలి.



**- అవగాహనతోనే ధీమా** **- స్వయం సహాయక సంఘాల సభ్యులకు చేకూరనున్న ప్రయోజనం**

# మహబూబాబాద్ జిల్లాలో భారీగా నష్టం

**మహబూబాబాద్,సెప్టెంబర్ 2:** భారీ వర్షాలు రాష్ట్ర ప్రజానీకాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరుతున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికారులను అడిగి మంత్రులు తమ తమ నియోజకవర్గాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో భాగంగా మహబూబాబాద్ ఆర్ఎన్‌బీ గెస్ట్ హౌస్‌లో వివిధ శాఖల అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వర్షాల ప్రభావం వల్ల రైతులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు, కుంటలు, వాగులు ప్రమాద స్థాయిలో ఉండడం వల్లన ప్రజలు అటు వైపు వెళ్ళకుండా పోలీసుల బందోబస్త్ నిర్వహించాలన్నారు. మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం, రాళ్ళు వాగు ప్రమాదంపై మంత్రి ఆరా తీశారు. ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా

**వరదలతో పలు ప్రాంతాల్లో సహాయక చర్యలు**
**అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క**

కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్‌లకు ఆదేశాలు జారీ చేశారు మంత్రి సీతక్క. మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న అధికారులు అందరు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలపై సంబంధిత అధికారులు త్వరగా సర్వే చేసి రిపోర్ట్ అందజేయాలన్నారు. వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహబూబాబాద్ సమీపంలోని అయోధ్య గ్రామంలో చెరువు కట్ట తెగింది. దీంతో విజయవాడ-కాజీపేట మార్గంలో రైళ్లు నిలిచిపోయాయి. ఇంటికన్నె-కేసముద్రం మధ్య రైల్వే ట్రాక్ ధ్వంసమైంది. ఎగువ, దిగువ రైలు మార్గాల్లో కంకర కొట్టుకుపోయింది. మహబూబాబాద్ శివారులో రైలుపట్టాలపై భారీగా వరదనీరు ప్రవహించడంతో మచిలీపట్నం, సింహపురి ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో వాటిని ఆపేశారు. తాళ్లపూసలపల్లి వద్ద రైల్వేట్రాక్‌కు వరద తాకింది. దీంతో పందిళ్లపల్లి వద్ద 4 గంటలపాటు మహబూబ్‌నగర్-విశాఖ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. విజయవాడ-కాజీపేట మార్గంలో ట్రాక్ పైకి వరద చేరికతో 24 రైళ్లను నిలిపేశారు.

# నడిగడ్డ సస్యశ్యామలం చేసిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి

**వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించినజెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ.**



అక్షర విజేత గద్వాల్ టౌన్ : మహానేత దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తా లోని విగ్రహాన్నికి జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..అనంతరం సరితమ్మ మాట్లాడుతూ నడిగడ్డ సస్యశ్యామలంగా తీర్చి దిద్దాడనికి కృషి చేస్తున్న నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్ లు నిర్మాణం చేశారని, ప్రతి పేద కుటుంబానికి ఉచిత వైద్య సదుపాయం అందాలని ఆరోగ్య శ్రీ,విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్ మెంట్ అందించారు ....ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానాయకుడు. పాదయాత్ర చేసి అధికారంలోకి తెచ్చిన నాయకుడు.మాట తప్పేది లేదు.. మడమ తిప్పే అలవాటు లేదంటూ ప్రజల వద్దకు ఎన్నో సంక్షేమ పథకాల తెచ్చిన ఆద్యుడు. ఒక్క మాటలో చెప్పాలంటే.. రియల్ లీడర్ అని సరితమ్మ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిననియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ



**అక్షర విజేత గద్వాల టౌన్:** జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ.గద్వాల పట్టణంలోని దౌదర్ పల్లిలో సేల్ టవర్ కోసం భూమి లోపల నుంచి ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్ల షాట్ సర్క్యూట్ తో చాకలి రాముడు కి చెందిన ఎద్దు మరియు కుర్వ జగదీష్ కి చెందిన మేక విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం తరపున అందుకోవడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన సేల్ టవర్ యజమన్యంపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సరితమ్మ సూచించారు.పశు వైద్య అధికారులు,పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని పంచనామ నిర్వహించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# అయిజ ఏక్లాస్ పురం శ్రీకృష్ణ జన్మాష్టమి పల్లకి ఊరెగింపు

**భగవద్గీత శ్లోకాలతో చిన్నారుల కోలాటాల అందాలతో తరలివస్తున్న శ్రీకృష్ణ పరమాత్మ**

**శ్రీకృష్ణు పరమాత్మ ను పుష్పాలతో ఘనంగా అలంకారం**





**అక్షర విజేత/అయిజ:**అల్లంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఏక్లాస్ పురం అయిజ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తులతో పల్లకి ఊరు ఎరిగింపు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు క్రీస్తుపూర్వము 3228 సం,జూలై నెల 19వ తేదీన బహుళ అష్టమి దినమున వృషభ లగ్నములో పుట్టాడు.ఇప్పటికి 5252 సం?ల పూర్వము శ్రీకృష్ణుడు భూమిమీద పుట్టాడు.అర్థము చేసుకుంటే ఆయన జీవితమే గొప్ప జ్ఞాన సందేశము.దానిప్రకారం శ్రీకృష్ణుని జన్మలో కూడా గొప్ప జ్ఞానము ఇమిడి ఉన్నదని చెప్పవచ్చును. శ్రీకృష్ణుడు ఎదురుకాళ్ళతో పుట్టడమే ఒక విశేషమైతే, ఆయన పుట్టిన అష్టమి దినము కూడా విశేషతను సంపాదించుకొన్నది. అమావాస్య నుండి పౌర్ణమి వరకు 15 రోజులు, అట్లే పౌర్ణమి నుండి అమావాస్య వరకు 15 రోజులుండుట అందరికీ తెలిసిన విషయమే. శ్రీకృష్ణుడు పౌర్ణమి నుండి అమావాస్య వరకు గల 15 దినములందు మధ్యలో గల అష్టమి దినమునందు జన్మించాడు. 15 దినములలో పాడ్యమి నుండి సప్తమి వరకు 7 దినములు, మధ్యలో అష్టమి, తర్వాత నవమి నుండి అమావాస్య వరకు 7 దినములు గలవు. 7o1o7=15 పదిహేనును రెండు సమాన భాగములు చేయవలయునంటే 7 మరియు 7 దినములుగా విభజించగా ఒకటి శేషము మిగులును. ఆ ఒక్క దినము అష్టమిగా గుర్తించి, అష్టమికి ముందు 7. వెనుక 7 దినములు గుర్తించుకోవలయును. శ్రీకృష్ణుడు మధ్య దినమైన అష్టమియందే పుట్టుటకు విశేషమైన అర్థము గలదు. అదేమనగా!గవంతుడైన శ్రీకృష్ణుడు జ్ఞానమునకు, అజ్ఞానమునకు సంధిలాంటివాడు.అజ్ఞానము నుండి జ్ఞానమునకు,జ్ఞానము నుండి అజ్ఞానమునకు పోవుటకు ఆయన కేంద్రములాంటివాడు. ఎందరో జ్ఞానులు సహితము ఆయన తన జీవితములో నడచుకొన్న పద్ధతులనూ, ఆచరణలనూ చూచి, ఆయన చెప్పిన "గీత" అంతా బాగుగానే ఉంది, కానీ ఆయన ఆచరణ మాకు నచ్చలేదు.ప్రవర్తన ముఖ్యము కదా, లోపల గుణములను బట్టియే కదా,ఎవరైనా ఆచరించేది ఆయన ఎన్ని చెప్పినప్పటికీ శ్రీకృష్ణుడు చేసిన పనులను బట్టి చూస్తే, బోధలు చెప్పినంత గొప్పవాడు కాదని తెలుస్తుందని అంటున్నారు. అటువంటివారు జ్ఞానము నుండి శ్రీకృష్ణుని ద్వారా అజ్ఞానములోనికి పోయినట్లు వారికున్న జ్ఞానము నిష్ప్రయోజనమన్నమాట శ్రీకృష్ణుడు ఏమి చెప్పాడో వారు అర్థము చేసుకోలేదన్నమాట అట్లే శ్రీకృష్ణుని చూచి ఆయన "చెప్పినది. చేయునది. చేయించునది" అంతా ఒకటేనని తెలిసినవారు జ్ఞానమువైపు సాగిపోగలరు. కావున శ్రీకృష్ణుడు అటు జ్ఞానమునకు, ఇటు అజ్ఞానమునకు మధ్యగలవాడని తెలియునట్లు అష్టమి రోజునే ఎంచుకుని పుట్టాడు. పరమాత్మ జ్ఞానయుతుడై యుండి అజ్ఞానయుతమైన ప్రపంచములోనికి అనగా జ్ఞాన ప్రకాశవంతమైన పరము నుండి అజ్ఞాన అంధకారమైన ప్రపంచములోనికి వచ్చి భగవంతునిగా పుట్టాడు. అని ఎంతో గొప్పగా చెప్పడం జరిగింది భగవద్గీత ఆధారంగానే శ్రీకృష్ణ జన్మాష్టమి చేస్తున్నామని వారు మాట్లాడడం జరిగింది పల్లకి ఊరేగింపు కార్యక్రమానికి కమిట ప్రెసిడెంట్ నరేష్ సతీష్ భాస్కర్ వీరేష్ వీరేష్ గంగాధర్ ఈరన్నగౌడ్ సురేందర్ గౌడ్ వినోద్ మధు ఆంజనేయులు కళావతి శారదా ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు..

# కృష్ణ నదికి భారీ వరద ప్రవాహం



అక్షర విజేత కృష్ణ: కృష్ణ మండలకేంద్రంలోని క్రిష్ణ నది పరీవాహక ప్రాంతాల్లో పర్యాటించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వరద ప్రవాహాన్ని పర్యవేక్షించి, ఆయా ప్రాంతాలలో ఉన్న జనాలను అప్రమత్తం చేశారు. కురుస్తున్న ఈ భారీ వర్షాల కారణంగా ఏ సందర్భంలోనైనా ప్రవాహం పెరగొచ్చు. కావున వారు ఈ సందర్భంగా అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఈ వర్షాల కారణంగా నీట మునిగిన పంటలను పరిశీలించారు. నష్టపోయిన వారిని ప్రభుత్వం తరుపున తప్పకుండా ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాగనూర్ క్రిష్ణ మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరైయ్యారు.

# మానవత్వాన్ని చాట్టుకున్న యువకుడు



**అక్షర విజేత కృష్ణ:** కృష్ణ మండలకేంద్రంలోని కున్సి గ్రామానికి చెందిన ఆలీ సబ్ కొన్ని రోజుల నుండి ఆరోగ్య రీత్యా తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన యువకుడు మ్యకలి భీమ్ ఆ కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యావసర వస్తువులతో పాటు 50 కేజీ లా బియ్యాన్ని అందించి తన మానవత్వాన్ని చట్టుకు న్నాడు భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి తను నిరంతరం కృషి చేస్తానని అందుకు గ్రామ యువకులు,పెద్దలు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో %+% రమేష్,మోహన్ ,మైభు, కిష్టు పాల్గొన్నారు "

# మాజీ ముఖ్యమంత్రి, డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డికు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షరా విజేత గద్వాల్ టౌన్:** గద్వాల జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌక్‌లో గల డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసి సంఘసంస్కర్త, ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి.డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, మురళి, నరహరి శ్రీనివాసులు, బొట్టు సుధాకర్, బంగి సుదర్శన్, నాయకులు గోవిందు, ధర్మానాయుడు, భగీరథ వంశీ, రామయ్య శెట్టి, శుకుర్, సీతారాములు, వంట భాస్కర్, నెమలికంటి అంజి, ఎండి.మోయిన్, ప్రవీణ్, మధు, మోబిన్, రామచందర్, శంకర్, వీరేష్, నర్సింలు, రిజ్వాన్, నరసింహారాజు, బాలాజీ, మోహన్ యాదవ్, హనుమంతు చారి, కొత్త గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ 15వ వర్ధంతి వేడుకలు

## నివాళులు అర్పించిన డి.ఆర్ శ్రీధర్



**అక్షర విజేత ధరూర్:** ధరూర్ మండల కేంద్రంలో డాక్టర్ వైయస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని ధరూర్ మండల కాంగ్రెస్ నాయకులు డి ఆర్ శ్రీధర్ సిటిజన్స్ ఫోరం మోహన్ రావు ఘనంగా వైఎస్ఆర్ కు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డియర్ శ్రీధర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీని, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని వైయస్సార్ ని ప్రశంసించారు. అలాగే ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన డి ఆర్ శ్రీహర్ష, ఎంటికల హనుమంతు, డ్రైవర్ వెంకట రాములు మహాదేవుడు, గోసి గోవిందు పెద్ద కిష్టన్న, ఎంటికల ఈదన్న, సంకట దేవన్న, సంకటి నాగరాజు, గుండన్న, లాజర్, టైలర్ తిమ్మన్న, సురేష్ తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నోనిపల్లి రిజర్వాయర్ ముంపు గ్రామ ప్రజల ఆందోళన

## సర్ది చెప్పిన గట్టు ఎస్ఐ



**అక్షర విజేత గట్టు మండలం:** చిన్నోనిపల్లి రిజర్వాయర్ ముంపు గ్రామ ప్రజలు భయ ఆందోళన చెందుతున్నారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్లో కావాల్సిన వసతులు మరియు ఉండటానికి ఇల్లు కనీసం గుడిసె కూడా వేసుకున లేని దీన స్థితిలో చిన్నోనిపల్లి భూ నిర్వాసిత రైతులు సర్వం కోల్పోయి త్యాగం చేసిన పాపానికి మాకు పడిన శిక్ష ఇది అని ప్రజలు రిజర్వాయర్ దగ్గరకు చేరుకొని ఆందోళన చేపట్టారు.. పదిమంది బాగుపడతారని 19 సంవత్సరాల క్రితం చిన్నోనిపల్లి రైతులు త్యాగం చేసి ఇస్తే నిర్వాసితులకు కనీసం ఇల్లు కట్టించలేని పరిస్థితిలో గత బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన దానివల్లే మాకు ఈ గతి పట్టిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పని చేస్తుందని చిన్నోనిపల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నోనిపల్లికి న్యాయం చేస్తారని నమ్మకంతో బ్రతుకుతు న్నామని గ్రామస్తులు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మళ్లీ నిన్న రాత్రి రిజర్వాయర్లో కి కాలువ నీరు మరియు వాగులు ఉధృతంగా పారుతున్న వరద నీరు రావడంతో గ్రామం మునిగిపోయే ప్రమాదంలో ఉందని, గ్రామస్తులం దరు పెద్ద ఎత్తున రిజర్వాయర్ కట్ట దగ్గరికి వెళ్లి ఆందోళన చేపట్టారు. వెంటనే గట్టు ఎస్ ఐ మల్లేష్ అక్కడికి చేరుకొని ఆందోళన చేపట్టిన గ్రామస్తులకు సర్ది చెప్పారు. గ్రామంలోకి వాటర్ రాకుండా చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఆందోళన విరమించారు. కలెక్టర్ ఆర్డీవో గారు మరియు ఎమ్మార్వో సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని ప్రజలు వేడుకొం టున్నారు.

# ఖమ్మం ప్రజలకు వరద ముప్పుకు రెండు ప్రధాన కారణాలు

## -లకారం చెరువు చుట్టూ ఆనకట్ట కట్టడం



**అక్షర విజేత ఖమ్మం :-**1) బల్లేపల్లి నుంచి న్యూ విజన్ స్కూల్ మీదుగా లకారం చెరువు అలుగు నుండి దిగువకు వెళ్లాల్సిన వరద నీరు ..లకారం చెరువుకు చుట్టూ (వాక్ వే) నిర్మించడం వల్ల ఎగువ నుంచి వచ్చే వరద నీరు లకారం చెరువు వద్ద ఎటు వెళ్లకుండా వెనుకకు పోటెత్తడంతో కవిరాజ్ నగర్ కాలనీలు, పాత కలెక్టర్ ఆఫీస్ వెనక ఉన్న ప్రాంతాలు, చెరువు బజార్, చైతన్య నగర్, మైసమ్మ గుడి ప్రాంతాలు వరద నీటితో మునిగిపోయాయి. లకారం చెరువుకు చుట్టూ ఆనకట్ట వేయటం, ఎగువ నుంచి వచ్చే వరద నీరు వెళ్లే కాలువ చిన్నగా ఉండటం వంటి కారణాలతో ప్రజలకు నేడు ఇబ్బందులు తెచ్చాయి. రకారం చెరువు వద్ద మూడు కోట్ల తో డ్రైనేజ్ నిర్మాణాలు ముందు చూపు లేకుండా నిర్మించడం వల్ల ప్రయోజనం లేకుండా పోయింది. ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద మున్నేరుపై ఎత్తుగా చెక్ డ్యామ్ నిర్మించడం. 2) ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద గత రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన చెక్ డ్యామ్ ఎత్తు ఎక్కువగా ఉండటంతో కోట నారాయణపురం, ప్రకాష్ నగర్, మోతే నగర్, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంతాలు, టీచర్స్ కాలనీ, జలగం నగర్, కాల్వ ఒడ్డు స్మశాన వాటిక ప్రాంతాలు, సమ్మక్క సారక్క వెంకటేశ్వర నగర్ ప్రాంతాలకు వరద నీరు వెనుకకు పోటెత్తడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. చెక్ డ్యామ్ ఎత్తు ఎక్కువగా ఉండటం వల్ల ప్రకాష్ నగర్ బ్రిడ్జికి రెండు వైపులా వరదనీరు పెద్ద ఎత్తున వ్యాపించాయి. చెక్ డాం ఎత్తు తగ్గించాలని ప్రజలు వేడుకున్నా కూడా గత పాలకులు పట్టించుకోకపోవడంతో నేడు ప్రజలు తీవ్ర ఆస్తి నష్టానికి గురికావాల్సి వచ్చింది. వరద బాధితులకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. పాలకుల తప్పిదానికి ఖమ్మం ప్రజలు తీవ్ర ఆవేదనకు గురికావాల్సి వచ్చింది.

# చిన్నోనిపల్లి రిజర్వాయర్ గ్రామాన్ని సందర్శించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరితమ్మ



**అక్షర విజేత గట్టు:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామాన్ని నిర్వాసితులతో కలిసి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ సందర్శించి పరిశీలించారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుండి గ్రామంలోకి వరదనీరు చేరుకుంటుందని, దీంతో గ్రామస్థులు బిక్కుబిక్కుమని నివాసాలు ఉంటున్నాట్లు ఆందోళన చెందుతున్న విషయం తెలుసుకున్న ఆమె గ్రామస్థులతో కలిసి మాట్లాడారు.. సీప్టింగ్ చార్జీలు ఇవ్వలేదని, ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో విద్యుత్, తాగునీటి, మౌలిక సదుపాయాలు కల్పించ కుండా గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ అధికారులు తమపై ఒత్తిడి చేస్తున్నారని చిన్నోనిపల్లి గ్రామస్థులు ఆవేదన తెలిపారు. బాధితుల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారి ఈఈ రహీంవుద్దీన్ లతో చరవాణి ద్వారా సరితమ్మ మాట్లాడుతూ.. చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు నష్టం జరుగక ముందే,ఆర్ అండ్ ఆర్ సెంటర్ ను వినియోగంలోకి తీసుకువచ్చి,వారికి పెండింగ్లో ఉన్న బిల్లు లను అందించాలని, గతంలో 18 సంవత్సరాల లోపు ఉన్న వారికి ప్లాట్లు ఇవ్వలేదని, ఇప్పుడు అలాంటి వారిని గుర్తించి నివాస గృహాల నిర్మాణం కోసం ప్లాట్లు మంజూరు చేయాలని అధికారులకు సరితమ్మ సూచించారు. చిన్నోనిపల్లి గ్రామస్థులు ఎవరు కూడా అధైర్య పడవద్దని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఒకరికి అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వీరి వెంట చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితులు,కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామాల నాయకులు,అధికారులు తదితరులు ఉన్నారు

# 2 లక్ష 50 వేలు రూపాయల ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని రాయపురం గ్రామానికి చెందిన ఐశ్వర్య డాటర్ ఆఫ్ జనార్ధన్‌కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్ష 50 వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, చిట్టెం పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ నాగన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హార్దిక మంత్రి ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణం



**ముదిగొండ:** మండలం వల్లపురం గ్రామం మరియు చింతకాని మండలం మత్కేపల్లి నామవరం మధ్య సుమారు 8 కోట్ల రూపాయలతో మధిర ఎమ్మెల్యే గారు ప్రస్తుత తెలంగాణ డిప్యూటీ సీఎం మరియు హార్దిక మంత్రి గారి ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణం జరిగింది అది ముదిగొండ మండలం చింతకాని మండలాన్ని కలుపుతూ బోనకల్ మధిర మార్గాల ద్వారా ఏపీకి వెళ్ళుటకు చాలా సుసౌకర్యంగా ఏర్పాటు చేయడం జరిగింది అట్టి బ్రిడ్జి కి సంబంధించిన అప్రోచ్ రోడ్డు నిన్న మొన్నటి భయంకరమైన వరదల కారణంగా ప్రమాదకరంగా డ్యామేజ్ జరిగింది ఇట్టి డ్యామేజ్ ని సత్వరమే శాశ్వతంగా నామారం వైపు మరియు మల్లాపురం వైపు అటు ఇటు రెండువందల మీటర్ల మేర సిమెంట్ సైడ్ వాళ్ళు నిర్మాణం అత్యవసరం అవుతుంది దానిని యుద్ధప్రాతిపాతికిన నిర్మించవలసినదిగా మధిర నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు దానిని వెంటనే డిప్యూటీ సీఎం బట్టి గారు త్వరితగతిన నిర్మాణ పనులను చేపడతారని మా మధిర నియోజకవర్గ ప్రజల బాగోగులను మాకంటే ముందుగా బట్టి గారు గుర్తించి చేస్తారని ఆశిస్తూ దీనిని వారి దృష్టికి తీసుకుని వెళ్లవలసిందిగా మధిర నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు

## డ్యామేజ్ అయిన వల్లపురం మున్నేరు బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు



**అక్షర విజేత ముదిగొండ :-** మండల పరిధిలోని వల్లపురం గ్రామం మరియు చింతకాని మండలం మత్కేపల్లి నామవరం మధ్య సుమారు 8 కోట్ల రూపాయలతో మధిర ఎమ్మెల్యే ప్రస్తుత తెలంగాణ డిప్యూటీ సీఎం మరియు ఆ ర్థిక మంత్రి ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణం జరిగింది అది ముదిగొండ మండలం చింతకాని మండలాన్ని కలుపుతూ బోనకల్ మధిర మార్గాల ద్వారా ఏపీకి వెళ్ళుటకు చాలా సుసౌకర్యంగా ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి బ్రిడ్జి కి సంబంధించిన అప్రోచ్ రోడ్డు నిన్న మొన్నటి భయంకరమైన మున్నేరు వరదల కారణంగా ప్రమాదకరంగా డ్యామేజ్ జరిగింది ఇట్టి డ్యామేజ్ ని సత్వరమే శాశ్వతంగా నామారం వైపు మరియు మల్లాపురం వైపు అటు ఇటు రెండువందల మీటర్ల మేర సిమెంట్ సైడ్ వాళ్ళు నిర్మాణం అత్యవసరం అవుతుంది దానిని యుద్ధప్రాతిపాతికిన నిర్మించవలసినదిగా మధి ర నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు దానిని వెంటనే డిప్యూటీ సీఎం బట్టి త్వరితగతిన నిర్మాణ పనులను చేపడతారని మా మధిర నియోజకవర్గ ప్రజల బాగోగులను మాకంటే ముందుగా బట్టి గుర్తించి చేస్తారని ఆశిస్తూ దీనిని వారి దృష్టికి తీసుకుని వెళ్లవలసిందిగా మధిర నియోజకవర్గ ప్రజలుకోరుకుంటున్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**అక్షర విజేత భద్రాచలం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటిడిఏ రోడ్డు లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక వరద నీరు రోడ్ల పైకి రావడం వల్ల ప్రజలకు ఇబ్బంది జరుగుతుందని, ప్రతి ఒక్కరూ కూడా ఇల్లు కట్టుకునే సమయంలో డ్రైనేజీ కొరకు కొంత స్థలం కేటాయించి మిగతా స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలియజేశారు. లేని పక్షంలో డ్రైనేజీ నిర్మించడానికి స్థలం లేక వర్షపు నీరు రోడ్ల పైకి వస్తుందని దానివల్ల అనేక ఇబ్బందులు, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, రసమళ్ళ రాము. తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారే

**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం లో మహానేత దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ములకలపల్లి మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడిగడ్డ సస్యశ్యామలంగా తీర్చి దిద్దాడనికి కృషి చేస్తున్న నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్ లు నిర్మాణం చేశారని, ప్రతి పేద కుటుంబానికి ఉచిత వైద్య సదుపాయం అందించారని ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్ మెంట్ అందించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానాయకుడు పాదయాత్ర చేసి అధికారంలోకి తెచ్చిన నాయకుడు మాట తప్పను మడమ తిప్పను అంటూ ప్రజల వద్దకు ఎన్నో సంక్షేమ పథకాల తెచ్చిన ఆద్యుడు. ఒక్క మాటలో చెప్పాలంటే రియల్ లీడర్ అని ఆయన కొనియాడారు. అనంతరం ములకలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది ఎలా



పనిచేస్తున్నారు, రోగులకు సరైన వైద్యం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మందులు కొరత ఉందని సిబ్బంది తెలియజేయగా జిల్లా డిఎంహెచ్ఓ తో ఫోన్లో మాట్లాడి తక్షణమే మందులు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జడ్పిటిసి బత్తుల అంజి, అమర్నాథ్, కృష్ణ, పువ్వాల మంగపతి, కారం సుధీర్, గాడి తిరుపతిరెడ్డి, శనగపాటి అంజి, రవి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మణుగూరును సందర్శించాలి

### బాధితులకు భరోసా ఇవ్వాలి ఐఎఫ్‌టి యు నాయకుల మంగీలాల్ విజ్ఞప్తి



**అక్షర విజేత మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం. భారీ వర్షాలు ఎన్నడూ లేని విధంగా మణుగూరును ముంచెత్తయని తెలంగాణ ముఖ్యమంత్రి మణుగూరును సందర్శించి ప్రజలకు భరోసా ఇవ్వాలని. ఐ ఎఫ్ టి యు నాయకులు ఆంగోత్ మంగీలాల్ కోరారు. సోమవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ మణుగూరు ప్రజలు కనీ వినీ ఎరగని రీతిలో వరద ముంపునకు గురయ్యారని. మణుగూరు చరిత్రలోనే ఇంత వరద తొలిసారని వాతావరణం విశ్లేషకులు చెబుతున్నారని. ఆకాశంలో మబ్బులు పడుతున్నాయంటే మణుగూరు ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని నిన్నటి విపత్తు ప్రజల్లో అంతటి ప్రభావాన్ని చూపించిందని. నష్టం అంచనా చెబితే అర్థం అయ్యేది కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మణుగూరు సందర్శిస్తే మాత్రమే మణుగూరు ప్రజల వరద ముంపు బాధలు అర్థమవుతాయని. వీలైనంత త్వరగా మణుగూరు సంద ర్శించి వరద ముంపు బాది తులకు అండగా నిలవాలని, బాధితుల కన్నీరు తుడవాలని, అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోాలని. ఆయన కోరారు. అనను కూల వాతావరణ పరిస్థి తులలో సైతం పోలీస్. రెవెన్యూ, విపత్తు నిర్వహణ, ఇతర శాఖలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ నాయకులు సైతం కాపాడటం. బాధితులకు అండగా నిలబడటం నిరాశ్రయులకు అన్న పానీయాలు అందజేయటం లో కూడా మణుగూరుకున్న ప్రత్యేకతను మరోసారి నిరూపించాలని. ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆపదలో ఆదుకున్న వాడే దేవుడని వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే గురుమూర్తి, కే నాగేశ్వరరావు, మెట్ల సాంబయ్య, అయితన బోయిన గోపి, కుంట నాగరాజు, ఇలబోయిన శంకర్, కుంజ శ్రీనివాస్, గోవిందా నాగేశ్వరరావు, షేక్ రజబ్ అలీ, చినబాబు, అశోక్, బత్తుల నాగేశ్వరరావు, కుంజాసాయి, సున్నం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ం

## మహానేత వైయస్సార్ సేవలు మరువలేనివి ఎమ్మెల్యే : మట్టా



**అక్షర విజేత / సత్తుపల్లి** – మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సత్తుపల్లిలోని వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలను అభిమానించే మహానేత వైయస్సార్ అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ప్రతి పేదవాడి గుండెలో గుడి కట్టుకున్న అభిమాననేత రాజన్నని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ మండల నాయకులు ఎండి కమల్ పాషా, గాదె చెన్నారావు, ముత్తారెడ్డి ఎర్ర జవహర్లాల్, గాదె నాగు, మానుకోట ప్రసాద్, సారథిరెడ్డి, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పునరావస కేంద్రాన్ని సందర్శించిన పినపాక ఎమ్మెల్యే పాయం




**అక్షర విజేత మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో వరదలకు గురైన లోతట్టు ప్రాంత ప్రజలను మణుగూరు గౌట్ జూనియర్ కళాశాలలో పునరావస కేంద్రానికి తరలించినారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు భోజనాలు సదుపాయం చేసామని తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదయిందని బాధితులకు అన్ని సదుపాయాలు చూసుకోవాలని అధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

## దేగల రాము ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్. జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట జనసేన పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి దేగల రామచంద్రరావు ఆధ్వర్యంలో. సోమవారం, అశ్వారావుపేట మండలంలో మారు మూల నివసిస్తున్న పెదమిద్ది గ్రామంలో సుమారు ఇరవై ఐదు కుటుంబాలకు అర్థికసాహాయంగా నిత్యవసర వస్తువులు, సరుకులు, దుపట్లు పంపిణీ చేయడం జరిగింది, అనంతరం అక్కడే చిన్నపిల్లల తో కేక్ కట్టింగ్ చేసి, చాక్లెట్ లు, బిస్కట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల ప్రెసిడెంట్ ఇస్లావత్ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లం రామకృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ గుమ్మల్ల పోసి ,టౌన్ ప్రెసిడెంట్ దామేర బాబీ, క్రాంతి కుమార్, సాయి, వంశి మరియు జనసైనికులు పాల్గొన్నారు

# నేడు భద్రాద్రి కొత్తగూడెం సమగ్ర స్వరూపం గ్రంథం ఆవిష్కరణ




**అక్షర విజేత అశ్వారావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్ వారు తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, కళలు, భాష, సాహిత్యం మొదలైన అంశాలపై వెలువరిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో రూపొందించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర స్వరూపం 3 వ తేదీ మంగళవారం ఉదయం 10:30 కు కొత్తగూడెం ఆనందఖని లోని టీచర్స్ ట్రైనింగ్ సెంటర్లో ఆవిష్కృతం కానుంది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరిస్తారని పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య ,జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథం కన్వీనర్ డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాసకర్తలు, సాహిత్యాభిమానులు, కవి రచయితలు సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు.

## నాయకన్ గూడెం వద్ద వరద తాకిడికి ముగ్గురు గల్లంతు



**అక్షర విజేత నేలకొండపల్లి :**ఖమ్మం జిల్లా పాలేరు నియోజ కవర్గంకూసు మంచి మండలం నాయకన్ గూడెం వద్ద అలుగు వరద తాకిడికి కొట్టుకుపో యిన యాకుబ్ మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు. అలుగు నుంచి 200మీటర్ల దూర ంలో బయటపడిన మృత దేహం .నిన్న వరదలో ముగ్గురు గల్లంతు కాగాఒకర్ని రక్షించిన స్థానిక యువత, పోలీసులు..ఇద్దరు గల్లంతు అయ్యారుమరోకరి కోసం గాలిస్తున్న పోలీసులు, అధికారులు..

# పేదలకు నిత్యవసర సరుకులు అందజేసిన లక్ష్మణరావు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**గత రెండు మూడు రోజుల నుంచి భారీ వర్షాలతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవడం వల్ల ప్రజాజీవనానికి ఆటంకం ఏర్పడింది. ఈ వర్షాభావ పరిస్థితుల వలన నిరుపేదలకు పూట గడవడం గగనమైంది. రెక్కాడితే గాని డొక్కాడిని దినచర్య కూలీల అగమ్య గోచర పరిస్థితులను ఆకలింపు చేసుకొని వారికి అండగా నిలిచి తమ దాతృత్వాన్ని చాటుకున్న గొప్ప వ్యక్తిత్వం ఉన్న మంచి మనిషి స్థానిక కాంగ్రెస్ వీడియో ఇన్చార్జి మన మల్లెల లక్ష్మణరావు. సోమవారం ఆయన మండల కేంద్రమైన ఎస్సీ కాలనీలో సుమారు 40 మందికి నిత్యవసర సరుకులు అందించి వారి ఆకలి బాధల్లో తోడు నిలిచారు. ఒక్కొక్క కుటుంబానికి సుమారు 5 కేజీల బియ్యం, పప్పు, పంచదార, ఉప్పు, వంటనూనె,కారం వివిధ రకాల నిత్యవసర సరుకులను వారి చేతుల మీదుగా అందజేసి మీ ఆపదలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిన్న అంబేద్కర్ సెంటర్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు కూడా సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం లక్ష్మణరావు మాట్లాడుతూ వాతావరణ మార్పుల వలన ప్రజలకు అనేక సంఘటన ఎదురవ్ుతాయని ఆ సమయంలో తమకు తోచిన విధంగా ఆపదలో ఉన్న నిరుపేదలకు సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకుంటే మానవ జీవితం సార్థకం అవుతుందని ఆయన హితవు పలికారు. నిత్యవసర సరుకులు అందజేసిన మల్లెల లక్ష్మణరావుకు ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ వాసులు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి విలయతాండవంలో ఇంటి నుంచి బయటకు రాలేని క్లిష్ట సమయంలో మీరు చేసిన ఈ సహకారాన్ని ఎన్నటికీ మరువబోమని అందుకు మీకు మీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు

# వరద బాధితులకు అండగా జమాఅతె ఇస్లామి హింద్ (జెఐహెచ్ )



**అక్షర విజేత ఖమ్మం :**-ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరదలు వచ్చి సర్వం కోల్పోయి నిరాశరులైన 47 డివిజన్ వెంకటేశ్వర నగర్ లోని వరద బాధితులకు జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో వరద ముంపు బాధిత కుటుంబాలకు ఇండ్ల దగ్గరికి వెళ్లి మధ్యాహ్నం భోజనం పంపిణీ చేయడం జరిగింది. జమాఅతె ఇస్లామి హింద్ బాధ్యులు నిరాశరులైన వరద బాధితులతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి నష్టపోయిన కుటుంబాలకు సరైన నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు . మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ వెంటనే నిర్మించాలని అన్నారు జమాఅతె ఇస్లామి హింద్ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా మాట్లాడుతూ వరద బాధితులకు రాత్రి భోజన సదుపాయం మరియు రేపు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు జమాఅతె ఇస్లామి హింద్ నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యాక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ షేక్ రఫీ , మాజి పట్టణ అధ్యక్షులు ఖలీల్ అహ్మద్ ఖాన్, అబ్దుస్ సుబూర్, నిజాముద్దీన్, గౌస్, యసుఫ్ షరీఫ్, ఫయాజ్, షెక్ ఇలియాస్ ఎస్ ఐ ఓ జిల్లా అధ్యక్షులు ఆమెర్ తదితరులు పాల్గొన్నారు

# బెల్ట్ షాపులు అక్రమ మద్యం రవాణాపై చర్యలు తీసుకోవాలి

**-భద్రాచలం పినపాక నియోజకవర్గంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు -అధిక ధరలకు మద్యం అమ్మకాలు**

**-సరిహద్దు రాష్ట్రాలకు మద్యం సరఫరా - గుడి బడి తేడా లేదు.**

**-ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు -ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వినతి**



**అక్షర విజేత/భద్రాచలం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని జాతీయ వినియోగదారుల, మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి చెట్టి జస్వంత్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ జిల్లా కలెక్టర్ కు మద్యం మాఫియా పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పినపాక నియోజకవర్గంలోని మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి తమ ఇష్టారాజ్యంగా అధిక ధరలకు మద్యం అమ్ముతూ సామాన్య ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజకవర్గంలోని సరిహద్దు రాష్ట్రాలకు తెలంగాణ మద్యం సరఫరా చేస్తూ కోట్లాది రూపాయలను అక్రమ మార్గంలో సంపాదిస్తున్నారని, ప్రతి గ్రామంలో సుమారు పది బెల్ట్ షాపుల వరకు నిర్వహిస్తూ గుడి బడి అనే తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ మద్యం విచ్చలవిడిగా ఏరులై పారిస్తున్నారని ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి బెల్టు షాపులపై అక్రమ మద్యం రవాణా చేసే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారని ఆయన అన్నారు.

# అరెస్ట్ చేయకపోతే నిరాహార దీక్ష



**అక్షర విజేత కృష్ణ:** కృష్ణ మండలకేంద్రంలో ముడుమాల్ గ్రామ దళిత హృదయపూర్వక కమిటీ ఆధ్వర్యంలో కృష్ణ తహసిల్దార్ గారికి లెటర్ ఇవ్వడం జరిగింది ఇన్ని రోజులైనా చక్రపాణిని అరెస్టు చేయలేదని విధులనుండి సస్పెండ్ చేయలేదని చక్రపాణి వెనుకాల ఉన్న పెద్దలు మనుషులు ఎవరని సస్పెండ్ చేసేంతవరకు అరెస్టు చేసేంత వరకు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు 5 తారీకు నుండి రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలియజేస్తూ మెమొరడం ఇవ్వడం జరిగింది అని బి కృష్ణ తెలిపారు ఈకార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జీరగల్ నగేష్ ఎంఆర్పిఎస్ పృథ్వీరాజ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు

# వరద భాదితుల సహాయార్థం జి.వి. మాల్ 10లక్షలఆర్ధికసహాయం

**గుర్రం ఉమామహేశ్వరరావు జీవి మాల్, అధినేత ఖమ్మం**



**అక్షర విజేత ఖమ్మం:-** నగరంలో అకాల వర్షాల కారణం గా చరిత్ర లో ఎన్నడూ కనీ వినీ చూడనీ రీతిలో మున్నేరు నది కి 36 అడుగుల ఎత్తులో వరద నీరు పోటెత్తడంతో ఖమ్మం నగరం లోని పలు ప్రాంతాలు.. కాలనీలు వరద ముంపుకు గురై వేలాది మంది ప్రజలు నిరాశ్రయుల్యారు. వారి కడు దయనీయమైన పరిస్థితు లను చూసిన చలించిన జీ .వి . మాల్ యాజమాన్యం గుర్రం నరసింహా రావు, గుర్రం ఉమామహేశ్వర రావు తక్షణమే స్పందించి.ఖమ్మం వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కు రూ.10 లక్షల రూపాయల చెక్కును మన ఖమ్మం జిల్లా మంత్రి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భగా జీవిమాల్ .గుర్రం ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ఇల్లాంటి విపత్కర పరిస్థితి రావడం.. మొదటి సారి అని..ఇది చాలా బాధాకరమైన సంఘటం అని..తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది బాధితులను ఆదుకోవాలని తుమ్మలను కోరినారు. అంతే తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వరద భాధి తులను ఆదుకోవడానికి జీవి మాల్ ముందుకు రావడంఎంతో అభినందనీయం అని కొనియాడినారు. ఈ కార్యక్రమం లో జీవి మాల్ సిబ్బంది మరియు.రావూరి సైదా బాబు,.తుపాకుల ఏలుగొ%శీ%డ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిండు కుండల ప్రవహిస్తున్న మీనవోలు కట్లేరు





**అక్షర విజేత ఎర్రుపాలెం:**ఎడతెరిపి లేకుండా తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలతో ముంచెత్తి రాకపోకలను స్తంభింపజేసిన భారీ వర్షం కారణంగా వాగులు,కాలువలు నుంచి కట్లెరుకు భారీవరద చేరింది. ఎర్రుపాలెం మండలం మీనవోలు కట్లెరు నిండు కుండల పరవళ్ళు తొక్కుతుంది. సోమవారం ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ పర్యవేక్షణలో భాగంగా పెద్ద గోపవరం రింగ్ కోడలిరోడ్లపై వరద ప్రవహించ టంతో పోలీసు వారు గస్తీ ఏర్పాటు చేసి వాహనదారులకు అసౌకర్యం కలగకుండా కానిస్టేబుల్ను ఏర్పాటు చేసి సురక్షితంగా ప్రజలను అవతలకు దాటివేస్తున్నారు. కానిస్టేబుల్ ప్రకాష్ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ తగు చూచనలతో దగ్గరుండి ప్రజలను అవతలకు దాటేస్తున్నారు .ముఖ్యంగా వాహనదారులు వాగులు, వంకలు దాటే ప్రయత్నంలో సాహసాలు చేయవద్దని వరదలు,కాలువలు,బ్రిడ్జిలు వద్ద సెల్ఫీలు దిగవద్దని ఎస్ఐ వెంకటేష్ ఆదేశించారు. ఆయకట్టు పరిధిలో పరిసర పంటపొలాలు నీటితో మునిగి పంట నష్టం భారీగా వాటిల్లింది.మండలంలోని ముంపు గ్రామాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి తగిన పరిహారం చెల్లించి, ఆదుకోవాలని ప్రజల కోరుతున్నారు

# పేదలకు నిత్యవసర సరుకులు అందజేసిన లక్ష్మణరావు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**గత రెండు మూడు రోజుల నుంచి భారీ వర్షాలతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవడం వల్ల ప్రజాజీవనానికి ఆటంకం ఏర్పడింది.ఈ వర్షాభావ పరిస్థితుల వలన నిరుపేదలకు పూట గడవడం గగనమైంది. రెక్కాడితే గాని డొక్కాడిని దినచర్య కూలీల అగమ్య గోచర పరిస్థితులను ఆకలింపు చేసుకొని వారికి సహాయం చేయాలని సంకల్పం కలిగిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న మంచి మనిషి స్థానిక కాంగ్రెస్ వీడియో ఇన్చార్జి మన మల్లెల లక్ష్మణరావు తమ తాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన ఎస్సీ కాలనీలో సుమారు 40 మందికి నిత్యవసర సరుకులు అందించి వారి ఆకలి బాధల్లో తోడు నిలిచార. ఒక్కొక్క కుటుంబానికి సుమారు 5 కేజీల బియ్యం, పప్పు, పంచదార, ఉప్పు, వంటనూనె,కారం వివిధ రకాల నిత్యవసర సరుకులను వారి చేతుల మీదుగా అందజేసి మీ ఆపదలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిన్న అంబేద్కర్ సెంటర్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు కూడా సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం లక్ష్మణరావు మాట్లాడుతూ వాతావరణ మార్పుల వలన ప్రజలకు అనేక సంఘటన ఎదురవుతాయని ఆ సమయంలో తమకు తోచిన విధంగా ఆపదలో ఉన్న నిరుపేదలకు సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకుంటే మానవ జీవితం సార్థకం అవుతుందని ఆయన హితవు పలికారు. నిత్యవసర సరుకులు అందజేసిన మల్లెల లక్ష్మణరావుకు ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ వాసులు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి విళయతాండవంలో ఇంటి నుంచి బయటకు రాలేని క్లిష్ట సమయంలో మీరు చేసిన ఈ సహకారాన్ని ఎన్నటికీ మరువబోమమని అందుకు మీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు

# మండల వ్యాప్తంగా దంచికొట్టిన వానలు

## అతలాకుతలమైన జన జీవనం - సహాయ చర్యలు చేపట్టిన మండల అధికారులు



**అక్షర్ విజేత బోనకల్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు బోనకల్ మండలం అతలాకుతులమైనది. వాగులు వంకలు చెరువులు పొంగి పొర్లుతున్నాయి.మండల వ్యాప్తంగా రైతులు భారీగా నష్టపోయారు. భారీ వర్షాల నేపథ్యంలో మండల స్థాయి అధికారులు ఇంచార్జ్ ఎంపీడీవో వి.వి. శాస్త్రి, తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, గిరిధవర్ గుగులోతు లక్ష్మణ్,లు మండలంలోని బస చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, సహాయక చర్యలు చేపడుతూ, పరిస్థితి ని ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందిస్తున్నారు. పొంగిపోతున్న వాగుల వద్ద ప్రజలు దాటకుండా రహదారిని అడ్డుగా ట్రాక్టర్ ట్రక్కులను పెట్టిస్తున్నారు. ముష్టికుంట్ల గ్రామంలో బీసీ కాలనీలో సుమారు 150 కుటుంబాలు డ్రైనేజీ పొంగి పర్లటంతో ఇళ్లల్లోకి నీరు చేరింది. వారందరిని ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించి వారికి ఆహారం అందజేశారు.యుద్ధప్రాతిపాదికన ముష్టికుంట్ల గ్రామంలోని ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిని జెసిబి లతో డ్రైనేజీ వాటర్ ను బయటికి పంపటానికి చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ బాలికల వసతి గృహంలో నీరు చేరడంతో మోటార్ల ద్వారా నీటిని బయటకు పంపి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ష ప్రభావం ఇంకా ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తలు వహించాలని అవసరమైతే మేర బయటికి రావద్దని, ఎలాంటి అవసరం ఉన్న గ్రామంలో ఉన్న కార్యదర్శులు కానీ ప్రభుత్వానికి సంబంధించిన సిబ్బందికి తెలియచేయాలని కోరారు.

# ప్రజా శ్రేయస్సే ముఖ్యం ఎమ్మెల్యే : మట్టా



**అక్షర విజేత / సత్తుపల్లి** – ఎడాతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ తో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి, కల్లూరు మండలాల్లో సోమవారం ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. భారీ వర్షాలకు లంకాసాగర్ ప్రాజెక్టుకు భారీగా నీళ్ల రావడంతో ప్రాజెక్టును పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. లోతట్టు ప్రాంతలను పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలన్నారు. కల్లూరు మండలంలోని ఇటుక రాళ్ల చెరువుకు గండిపడగా దగ్గరుండి గండిని పూడిపించి సహాయ చర్యలు చేపట్టారు. అందరు అధికారులు సమన్వయంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆధుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్లు నీరజ చౌదరి, దోమ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు బుక్క కృష్ణవేణి, పోతురాజు కిషోర్, మాధవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు రిజర్వాయర్ ను,సందర్శించి పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**అక్షర విజేత నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లాలో అతి పెద్ద రిజర్వాయర్ ఆయన పాలేరు రిజర్వాయర్ వరద ఉధృతికి దెబ్బతిన్న నాయకన్ గూడెం దగ్గర రోడ్డును,పాలేరు, రిజర్వాయర్,కెనాల్ ను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి సందర్శించారు.

# రాయిగూడెం గ్రామం వద్ద నీట మునిగిన పొలాలను పరిశీలించిన బిసి సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు



**అక్షర విజేత నేలకొండపల్లి :** గత రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామం వద్ద భారీ వరద నీరు ప్రవహించడంతో రోడ్డు కొట్టుకుపోవడం మరియు రైతుల సుమారు 100 ఏకరాల పొలం మొత్తం నీట మునగడం జరిగింది ఆ నీట మునిగిన పొలాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు.. పరిశీలించారు.భారీగా వరధ ప్రవాహం రావడంతో నీట మునిగిన పంట పొలాలను,స్థానిక ఇళ్లల్లోకి వెళ్లి జాగ్రత్తగా ఉండాలని స్థానిక అధికారులు దృష్టికి అలాగే మంత్రి,దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో రెడ్డి, ఆకుల సత్యనారాయణ లింగం వెంకటేశ్వర్లు పందిటి రామారావు తోట రామారావు సురేష్ లక్క లక్ష్మణరావు పందిటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

